ఆంధ్రజ్యోతి


ANDHRAJYOTHY

రంగారెడ్డి

5 జిల్లా వార్తలు

బుధవారం 2 ఏప్రిల్ 2025

ఉష్ణోగ్రత : గరిష్ఠం 38.9 కనిష్ఠం 18.9



నియామకం

కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా రోహిత్‌రెడ్డి



నియామక పత్రం అందుకుంటున్న రోహిత్‌రెడ్డి

చౌదరిగూడ, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): కొందుర్గు మండలం శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన భీమిడి రోహిత్‌రెడ్డి కిసాన్ కాంగ్రెస్ జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమితులయ్యారు. మంగళవారం గాంధీభవన్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, రైతుల పక్షాన నిలుస్తానన్నారు.

మరుగుదొడ్లకు తాళం!

- కాలకృత్యాలు తీర్చుకునేందుకు జనం సతమతం
- పట్టించుకోని శంకర్‌పల్లి మునిసిపల్ అధికారులు
- వినియోగంలోకి తేవాలని ప్రయాణికుల డిమాండ్

7



కులకచర్ల మండలంలోని అనంతసాగర్ అడవి

విస్తరిస్తున్న అడవులు

రంగారెడ్డి, మేడ్చల్‌లో పెరిగిన భౌగోళిక ప్రాంతం

అడవుల విస్తీర్ణం పెంపొందించడానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. ప్రతీ సంవత్సరం మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతుండటంతో ఉమ్మడి జిల్లాలో అటవీ భూముల విస్తీర్ణం గడిచిన ఐదేళ్లలో గణనీయంగా పెరిగింది. అయితే వికారాబాద్ జిల్లా పరిధిలో మాత్రం స్వల్ప తగ్గుదల నమోదైంది. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన సామాజిక ఆర్థిక సర్వే-2025లో రాష్ట్రంలోని అటవీ భూముల వివరాలను వెల్లడించారు. ఈ సర్వే ఆధారంగా గత ఐదేళ్లలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో అటవీ విస్తీర్ణం మెరుగైంది. జిల్లాల వారీగా చూస్తే మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలో అటవీ విస్తీర్ణం గణనీయంగా పెరగగా వికారాబాద్ జిల్లాలో స్వల్పంగా తగ్గడం గమనార్హం.

- వికారాబాద్‌లో స్వల్ప తగ్గుదల
- రాష్ట్రంలో మేడ్చల్ జిల్లాకు 11వ స్థానం
- కంపా నిధులు పూర్తిగా వినియోగిస్తే మరిన్ని ఫలితాలు
- అడవుల ఆక్రమణలు అడ్డుకోకుంటే ప్రమాదమే

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి) : కొన్ని సంవత్సరాలుగా అటవీ ప్రాంతాల్లో వనమహోత్సవాలను నిర్వహించి విస్తృతంగా మొక్కలు నాటడం కారణంగా అటవీ సంపద పెరుగుతోందని తాజాగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సామాజిక ఆర్థిక సర్వే లో వెల్లడైంది. అటవీ విస్తీర్ణంలో మేడ్చల్ జిల్లా 11వ స్థానంలో ఉండగా, రంగారెడ్డిజిల్లా 18వ స్థానం, వికారాబాద్ జిల్లా 19వ స్థానంలో ఉంది. 2018-19లో రంగారెడ్డి జిల్లాలో అటవీ భూముల విస్తీర్ణం 5.87శాతం ఉండగా 2024-25 నాటికి 13.91శాతానికి పెరిగింది. అలాగే మేడ్చల్ జిల్లాలో అయిదేళ్ల కిందట 7.71శాతం ఉండగా ప్రస్తుతం 13.91శాతానికి పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. అలాగే వికారాబాద్ జిల్లాలో ఐదేళ్ల కిందట 13.15శాతం ఉన్న

మిగతా 7వ పేజీలో...



దౌల్తాబాద్ మండలం గుండెపల్లి అటవీ ప్రాంతం

గడిచిన ఐదేళ్లలో అటవీ భూముల విస్తీర్ణం (శాతంలో..)

జిల్లా	2018-19	2024-25
మేడ్చల్	7.71	22.93
రంగారెడ్డి	5.87	13.91
వికారాబాద్	13.15	12.15



బియ్యాన్ని పంపిణీ చేస్తున్న జ్ఞానేశ్వర్‌ముదిరాజ్

మాట నిలబెట్టుకున్న రేవంత్

- రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్
- రామాంజాపూర్‌లో సన్న బియ్యం పంపిణీ

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని పేద ప్రజలకు సన్న బియ్యం ఇస్తామని సీఎం రేవంత్ మాట నిలబెట్టుకున్నారని రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రామాంజాపూర్‌లో రేషన్ దుకాణం ద్వారా పేదలకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేదలకు సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ చేసిన తప్పుడు పనులకు రాష్ట్రం ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటుందని, అయినా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్‌యాదవ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



గొర్రెల మందపై వీధికుక్కల దాడి

- 21 జీవాలు మృతి.. సురంగల్ గ్రామంలో ఘటన

మొయినాబాద్ ఏప్రిల్1 (ఆంధ్రజ్యోతి) : గొర్రెల మందపై వీధి కుక్కలు దాడి చేసిన ఘటన మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని సురంగల్ గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన రైతు జవ్వాజి రవి యాదవ్ వ్యవసాయానికి అనుబంధంగా 30 గొర్రెలను సాకుతున్నాడు. బక్రీద్ వరకు వాటిని పెంచి అమ్ముకోవచ్చని భావించాడు. రోజుమాదిరిగా సోమవారం సాయంత్రం గొర్రెలను దొడ్డిలో కట్టేసి ఇంటికి వెళ్లిపోయాడు. అర్ధరాత్రి 2గంటల సమయంలో ఎనిమిది వీధి కుక్కలు మందపై దాడి చేయడంతో 21 గొర్రెలు మృతి చెందగా, తొమ్మిది తీవ్రంగా గాయపడ్డాయి. రవియాదవ్ దొడ్డి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని మొబైల్‌కు కనెక్షన్ ఏర్పాటు చేసుకున్నాడు. మందపై కుక్కల దాడిని మొబైల్‌లో చూసుకొని వెళ్లేసరికి చాలా గొర్రెలు మృత్యువాత పడ్డాయి. తనకు రూ3 లక్షల వరకు నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరాడు.



ఖర్గేకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యేలు

చాన్స్ ప్లీజ్..!

మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించాలని విన్నపం

అధిష్ఠానంపై ఒత్తిడి పెంచిన ఎమ్మెల్యేలు.. జానారెడ్డి లేఖతో మారిన పరిణామాలు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి) : మంత్రివర్గంలో స్థానం కోసం ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు అధిష్ఠానంపై ఒత్తిడిపెంచుతున్నారు. త్వరలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరగనున్న నేపథ్యంలో ఉమ్మడి రంగారెడ్డిజిల్లాకు కూడా ప్రాతినిధ్యం కల్పించాలని ఎమ్మెల్యేలు ముక్తకంఠంతో కోరుతున్న విషయం తెలిసిందే. ఉమ్మడి రంగారెడ్డిజిల్లా నుంచి ఒక్కరికి కూడా మంత్రివర్గంలో స్థానం లేకపోవడంతో ఈ సారి జరిగే మంత్రివర్గవిస్తరణలో అవకాశం కల్పించాలని ఎమ్మెల్యేలు కోరుతున్నారు. మంత్రివర్గంలో బెర్త్ కోసం గతంలో వేర్వేరుగా ప్రయత్నించిన ఎమ్మెల్యేలు చివరకు ఒకతాటిపైకి వచ్చారు. తమలో ఎవరికైనా ఒకరికి అవకాశం కల్పించాలని అందరూ కలిసి గట్టిగా కోరుతున్నారు. తమలో ఎవరికి అవకాశం కల్పించిన అభ్యంతరం లేదని అందరూ కలిసి అధిష్ఠానం పెద్దలను కలిసి లేఖ అందించారు. ఈ లేఖలో స్పీకర్ ప్రసాద్‌కుమార్ సంతకం కూడా ఉన్నట్లు తెలిసింది. ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, టి.రామ్మోహన్‌రెడ్డి, బి. మనోహర్‌రెడ్డి, యాదయ్య మంగళవారం ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, ఏఐసీసీ జనరల్

మిగతా 7వ పేజీలో...

చాక్లెట్ కొట్టేశాడని..

బాలుడిని నిర్బంధించి చితకబాదిన డీమార్ట్ యాజమాన్యం.. కేసు నమోదు

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం టౌన్ మంచాల రోడ్డులో ఉన్న మెగా డీమార్ట్‌లో చాక్లెట్ దొంగిలించాడని ఓ బాలుడిని నిర్బంధించి చితకబాదిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం తెప్పలమడుగు గ్రామానికి చెందిన ఆరూరి శివ(14) మంచాల మండల పరిధి నోములలోని మహాత్మా జ్యోతి బాపూలే బీసీ వసతి గృహంలో 9వ తరగతి చదువుతున్నాడు. కాగా మంగళవారం మధ్యాహ్నం వసతి గృహం నుంచి బయటకు వచ్చిన శివ ఇబ్రహీంపట్నంలోని మెగా డీ మార్ట్‌లోకి వెళ్లి చాక్‌లెట్ దొంగిలించాడు. అది గమనించిన యాజమాన్యం ఆ బాలుడిని ఓ రూంలో నిర్బంధించి చితకబాదింది. వసతిగృహం వార్డెన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీ మార్ట్ యాజమాన్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

సమీకృతం.. అసంపూర్ణం!

అర్ధంతరంగా నిలిచిన మార్కెట్ యార్డ్ నిర్మాణం

- నిధులు రాలేదని పనులు ఆపేసిన కాంట్రాక్టర్
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా యార్డు
- రోడ్లపై కూరగాయలు, పండ్ల విక్రయాలు
- రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న ప్రజలు

మహేశ్వరం, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి) : రైతులు పండించిన కూరగాయలు, పండ్లతో పాటు మటన్, చికెన్, చేపలు తదితర నిత్యావసర వస్తువులు ఒకేచోట విక్రయాలు జరగాలనే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తుక్కుగూడ పురపాలక సంఘంలో సమీకృత మార్కెట్ యార్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. రూ.10.16 కోట్ల అంచనా వ్యయంతో 2022లో పనులు ప్రారంభించారు. తొలివిడతగా రూ.4.5 కోట్ల నిధులు మంజూరు చేశారు. అయితే సమీకృత మార్కెట్ యార్డు నిర్మాణం చేపట్టిన శ్రీకో ప్రాజెక్టు సంస్థ ఇందుకోసం రూ.3.30 కోట్లు ఖర్చు చేసింది. అయితే పనులకు సంబంధించి ఆ సంస్థకు కేవలం రూ.50లక్షల నిధులు మాత్రమే విడుదలయ్యాయి. మిగతా రూ.2.80కోట్లు విడుదల చేస్తేనే పనులు చేస్తామని అర్ధంతరంగా ఆపేశారు. మార్కెట్ నిర్మాణానికి అదనంగా రూ.5.66 కోట్లు విడుదల చేయాలని అధికారులు ప్రతిపాదనలు చేశారు. కానీ ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదు. రెండు అంతస్తుల వరకు

మిగతా 8వ పేజీలో...



తుక్కుగూడలో అసంపూర్తిగా దర్శనమిస్తున్న సమీకృత మార్కెట్ యార్డు



నిధులు విడుదల చేయాలి

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సమీకృత మార్కెట్ యార్డు నిర్మాణానికి నిధులు కేటాయించింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆగిపోయిన పనుల గురించి పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా మిగితా నిధులు మంజూరు చేసి మార్కెట్ యార్డు నిర్మాణం పూర్తి చేసి ప్రజలు ఇబ్బందులు తీర్చాలి.

- రవినాయక్, మాజీ కౌన్సిలర్

మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్ల సీజ్

కేశంపేట, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సీఐ నరహరి తెలిపారు. ఈమేరకు మంగళవారం సాయంత్రం సీఐ తన సిబ్బందితో కలిసి కాకునూర్ రోడ్డులో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా రెండు ట్రాక్టర్లు మట్టి లోడ్‌తో వెళ్తున్నట్లు గమనించారు. అనంతరం అనుమతి పత్రాలు చూపించాల్సిందిగా డ్రైవర్లను కోరారు. ఈమేరకు ఎలాంటి అనుమతులు లేవని డ్రైవర్లు చెప్పడంతో రెండు ట్రాక్టర్లను సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు. అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు

తిమ్మాపూర్‌లో తాగునీటి కటకట

- మరమ్మతుకు నోచని బోరు మోటర్
- పగిలిన భగీరథ పైప్‌లైన్
- ఇబ్బందుల్లో ప్రజలు

కొత్తూర్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీలోని తిమ్మాపూర్ రెండవ వార్డులోని బీసీ కాలనీలో తాగునీటి సమస్య తీవ్రమైంది. దాదాపు రెండేళ్ల క్రితం బోరు మోటారు పాడైపోవడంతో నీటి కోసం కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. కాలనీకి ట్యాంక్ ద్వారా నీరు సరఫరా అవుతుంది. కానీ కరెంట్ లేనప్పుడు నీటి సరఫరా నిలిచిపోతుంది. దీంతో ప్రజలు ఇతర బోర్లను ఆశ్రయించాల్సి వస్తుంది. బోరుమోటార్‌ను రిపేర్ చేయించాలని కాలనీవాసులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేకపోయిందని వారు వాపోయారు. ఇదిలా ఉండగా తిమ్మాపూర్-చేగూర్ సీసీ రోడ్డు నిర్మించిన సమయంలో మిషన్ భగీరథ వాటర్ పైప్‌లైన్ పగిలిపోయింది. పైప్‌లైన్ సీసీ రోడ్డు కింద ఉండడంతో మరమ్మతులకు నోచుకోలేకపోయింది. పగిలిన పైప్‌లైన్ నుంచే నీటిని ట్యాంక్‌లోకి ఎక్కించారే తప్పా సంబంధిత శాఖ అధికారులు మరమ్మతులు చేపట్టలేదు. ఇప్పటికైనా బీసీ కాలనీలో పాడైపోయిన బోరుకు మరమ్మతులు చేయించి, నూతన మిషన్ భగీరథ పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని తిమ్మాపూర్ ప్రజలు కోరుతున్నారు.



తిమ్మాపూర్ బీసీ కాలనీలో మరమ్మతుకు నోచని బోరు మోటార్



సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన చేస్తాం

బీసీ కాలనీలో బోరు మోటర్ పాడైపోయి రెండు సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. దాంతో కాలనీవాసులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేదు. అధికారులు స్పందించకపోతే బీజేపీ తరపున ఆందోళన చేస్తాం.

- అమడపురం నర్సింహాగౌడ్, బీజేపీ సీనియర్ నాయకుడు

హరీశ్ సభను సక్సెస్ చేద్దాం



మాట్లాడుతున్న జైపాల్‌యాదవ్

కడ్తాల్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): బోయిన్‌గుట్ట తండాలో రేపు(గురువారం) నిర్వహించే మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సభకు పెద్దఎత్తున జనసమీకరణ చేస్తున్నామని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ తెలిపారు. నాయకులు, కార్యకర్తలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని సభను విజయవంతం చేయాలని కోరారు. కడ్తాలలోని తన నివాసంలో జైపాల్ మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. హరీశ్‌రావు సభకు జనసమీకరణ, పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. 3న ఉదయం 10:30గంటలకు బోయిన్‌గుట్ట తండాకు హరీశ్‌రావు చేరుకుంటారని జైపాల్ చెప్పారు. తండాలో మహాత్మాగాంధీ, అంబేడ్కర్, సేవాలాల్ మహరాజ్‌ల విగ్రహాల ఆవిష్కరణల అనంతరం సభలో హరీశ్‌రావు ప్రసంగిస్తారని తెలిపారు. ముద్విన్‌లో జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్ రూ.10లక్షలతో ఓ పేద కుటుంబానికి నిర్మించి ఇచ్చిన ఇంటిని హరీశ్‌రావు ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమానికి మాజీ మంత్రులు సబితారెడ్డి, నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సత్యవతి, ఎమ్మెల్సీలు నవీన్‌రెడ్డి, వాణీదేవి, నాయకుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ హాజరవుతారని వివరించారు. గోలి శ్రీనివాస్‌రెడ్డి, ఎడ్మ సత్యం, దశరథ్‌నాయక్ నాయకులు హాజరయ్యారు.

నెలలుగా జీతాలివ్వకపోవడం అన్యాయం

శామీర్‌పేట, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వకుండా పని చేయించుకోవడం అన్యాయం అని, ఏం తిని బతకాలని కార్మికులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జీతాలివ్వకపోవడాన్ని నిరసిస్తూ మంగళవారం మండలంలోని లాల్‌గడీ మలకపేట పంచాయతీ కార్మికులు కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచాయతీ అధికారులు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదన్నారు. కుటుంబ పోషణకు అప్పు చేస్తున్నామని, ఇకపై అప్పు కూడా పుట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు జీతాలు చెల్లించకుంటే జిల్లా స్థాయిలో ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని కార్మికులు హెచ్చరించారు.



లాల్‌గడీ మలకపేట పంచాయతీ వద్ద ఆందళన చేస్తున్న కార్మికులు

లారీ వరి గడ్డి రూ.38వేలు!



యాచారం, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): నల్గొండ జిల్లా పెద్దవూర ప్రాంతానికి చెందిన వ్యాపారులు వరి గడ్డి తెచ్చి అమ్ముతున్నారు. లారీ గడ్డి మోపుల లోడ్‌ను రూ.38వేలకు విక్రయించారు. హాలియా, పెద్దవూర ప్రాంతాల నుంచి తెచ్చిన ఎండు గడ్డిని స్థానిక రైతులు కొంటున్నారు. ఎండకాలంలో పశువులకు మేత లేక అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నామని చెబుతున్నారు.

గ్రూప్-1 ర్యాంకర్‌కు సన్మానం

ఆమనగల్లు, ఏప్రిల్1(ఆంధ్రజ్యోతి): ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాల్లో రాష్ట్రస్థాయి 187వ ర్యాంక్, మల్టీజోన్‌లో 92వ ర్యాంక్ సాధించిన ఆమనగల్లు గుర్రంగుట్ట కాలనీకి చెందిన కావటి మల్లేశ్‌యాదవ్‌కు మంగళవారం బీజేపీ నాయకులు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. మల్లేశ్, అతడి తల్లిదండ్రులు యాదయ్య, పార్వతమ్మలను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. పట్టుదలతో చదివి రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించడం గొప్ప విషయమని బీజేపీ నాయకులు అన్నారు. ఇప్పటికే మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు మల్లేశ్ ఎంపికయ్యారని తెలిపారు. ప్రతిభతోనే గుర్తింపు వస్తుందని తెలిపారు. మల్లేశ్ అంకితభావంతో విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు కె.విక్రమ్‌రెడ్డి, పార్లమెంటరీ పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మణ్, బైకని శ్రీశైలం, రవి, టి.మల్లేశ్, ఆనంద్, వెంకటేశ్, టిల్లు, గిరియాదవ్, దుద్దు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



కావటి మల్లేశ్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

ఇచ్చిన మాట ప్రకారం సన్నబియ్యం పంపిణీ



సన్న బియ్యం పంపిణీ చేస్తున్న హరివర్ధన్‌రెడ్డి, నాయకులు

మేడ్చల్ టౌన్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ నిరుపేద కుటుంబాలకు ఇచ్చిన హామీ మేరకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. రేషన్ షాపుల్లో పేదకు బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తోందన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను తీరుస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారన్నారు. సన్న బియ్యం పంపిణీతో పాటు రైతుల నుంచి సన్నధాన్యం కని బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ దీపికనర్సింహారెడ్డి, నాయకులు వి.శ్రీనివాస్‌రెడ్డి, రమణారెడ్డి, సురేందర్, మర్రి నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన బార్ నూతన కార్యవర్గం

చేవెళ్ల, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి):చేవెళ్లలోని కోర్టు హాల్‌లో మంగళవారం చేవెళ్ల బార్ అసోషియేషన్ నూతన కార్యవర్గం బాధ్యతలు చేపట్టింది. అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేశ్‌గౌడ్, ఉపాధ్యక్షులు కృష్ణగౌడ్, నర్సింలు, జాయింట్ సెక్రెటరీ యాదగిరిగౌడ్, కోశాధికారి రవీందర్‌రెడ్డి, లైబ్రేరియన్ మల్లేశం, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ ప్రభాకర్‌రెడ్డి, లేడీ రిప్రజెంటేటివ్ గీతావనజాక్షి, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా రవీందర్, ప్రకాశం, ప్రదీప్‌రెడ్డి, యాదయ్య, శివరాజ్‌గౌడ్ బాధ్యతలు తీసుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు రవిశంకర్‌గౌడ్, పాండురంగారెడ్డి పాల్గొన్నారు.



బార్ అసోషియేషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



నూతన కమిటీని అభినందిస్తున్న నాయకులు

మహేశ్వరం, ఏప్రిల్1(ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికులకు సామాజిక భద్రత వెల్ఫేర్ బోర్డు వర్తింపజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రామ్మోహన్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం అమీర్‌పేటలో సీఐటీయూ మండల అధ్యక్షుడు శేఖర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పెరుగిపోతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. సంక్షేమ పథకాలను భవన నిర్మాణ కార్మికులు వినియోగించుకోవడం లేదన్నారు. 60సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్, పిల్లల చదువులకు స్కాలర్‌షిప్‌లు, గృహవసతి, అడ్డాల్లో వసతులు కల్పించాలన్నారు. ఇదే సందర్భంగా సీఐటీయూ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా యాదయ్య, ప్రధాన కార్యదర్శి శేఖర్, కోశాధికారి యాదయ్య, ఉపాధ్యక్షుడిగా దావీద్ ఎన్నికయ్యారు. చంద్రయ్య, నర్సింహ, రమేష్, కార్మికులు పాల్గొన్నారు.


బీసీ గర్జనకు తరలిన లాల్‌కృష్ణప్రసాద్

పరిగి, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో బుధవారం చేపట్టిన బీసీ పోరు గర్జనకు రాష్ట్రం నుంచి అన్ని పార్టీల బీసీ నాయకులకు తరలివెళ్లారు. పరిగికి చెందిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎం.లాల్‌కృష్ణప్రసాద్.. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్‌లతో కలిసి విమానంలో ఢిల్లీ వెళ్లారు. పోరు గర్జనతో బీసీల సత్తా చాటుతామని చెప్పారు.



పీసీసీ చీఫ్‌తో లాల్‌కృష్ణప్రసాద్

అలనాటి మేటి క్లాసిక్ మూవీ నందమూరి బాలకృష్ణ నటించిన
ఆదిత్య 369 మళ్ళీ మన ముందుకు వస్తుంది
ఏప్రిల్ 4న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 8.00,11.30,9.45
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30am
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05am | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.30pm
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.30am | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.30am
GLOBAL CINEMAS RELEASE

ఏప్రిల్ 4న బ్రహ్మాండమైన విడుదల



DEEPA ARTS



సప్తగిరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 9.15pm | మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 11.15,2.30,6.15,9.30
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.15,6.15 | తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,6.00

BLOCKBUSTER MAXX
నేడే చూడండి




సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30
సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00 | శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మీ/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30 | శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 8.00,11.00,2.00,6.00,9.00
ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,6.45,9.45 | గోకుల్ 70 - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15 | సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
వెంకటరమణ పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ 11.15,2.30,6.15,9.30 | శ్రీదేవి 70 - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30 | శ్రీకృష్ణ 70 - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.15,2.30,6.15,9.30 | జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00 | శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00 | రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00 | స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 1.30,4.20,7.15,10.00
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00 | నర్తకి 70ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30 | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | వైజయంతి 70 ఎ/సి - నాచారం | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
వెంకటేశ్వర 70 - గుమ్మడిదల

ఏప్రిల్ 4న బ్రహ్మాండమైన విడుదల
రామ్‌గోపాల్ వర్మ సారథ్యంలో భారీ చిత్రం



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
తాళ్లూరి 70 - ఇసిఐఎల్ | బివికె 70 - ఎల్.బి.నగర్

విజయవంతమైన 3వ వారం



విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 2.45pm | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30pm | అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
తాళ్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00 | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.30



BOOK YOUR TICKETS NOW
RAMAKRISHNA 35MM ABIDS | MUKTA A2 SENSATION KHAIRATABAD
AMB CINEMAS GACHHIBOWLI | PRASADS MULTIPLEX NTR GARDENS | DEVI 70MM RTC X ROAD
VENKATARAMANA KACHIGUDA | TARAKARAMA KACHIGUDA | METRO THEATRE BAHADURPURA
YADAGIRI SANTOSH NAGAR | ARADHANA RING ROAD | SAI RAJA MUSHEERABAD | LAXMI KALA ALWAL
PVR-INOX: CYBERABAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | NEXT GALLERIA MALL - PANJAGUTTA | IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | RK MALL - BANJARA HILLS | ATRIUM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | PRISM MALL- GACHIBOWLI | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MADINAGUDA | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | ASHOKA - KUKATPALLI
cinépolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL | TNR MALL - KOMPALI
SHALINI SIVANI - DSKN | BALANAGAR | CHNADRA NAGAR | MIYAPUR | MALKAJGIRI | TIVOLI SECUNDERABAD
ASIAN: CINE PLANET - KOMPALLY | CINE SQUARE - UPPAL | SIVA GANGA - DSKN | CINEPRIDE SHASHIKALA - MOOSAPET | SHA SHAENSHA - CHINTAL | M CUBE MALL - ATTAPUR | RADHIKA - KAPRA | MUKTA A2 MJR CINEMAS | SWAPNA - KATEDAN |
GACHHIBOWLI | AMEERPET SKY MALL-SANATHNAGAR | APARNA NALLAGANDLA | MOVIEMAX AMR MOULALI
AAA CINEMAS AMEERPET | J PRASAD MADINAGUDA
PVR-INOX CINEMAS S2 {Warangal} | GEMINI {Warangal} | ASIAN SRIDEVI MULTIPLEX {Hanamkonda, Warangal} | ASIAN USHA PRASAD {Nizamabad} | PVR VENU MALL {Nizamabad} | NATRAJ THEATRE {Nizamabad} | AVD MULTIPLEX {Mahaboobnagar} | AVD MULTIPLEX {Mahaboobnagar} | VITROSS {Miryalaguda} | ASIAN SAI RAM {Khammam} | SVC GEMINI {Manchiriyal} | MUKTA A2 CINEMAS SRINIVASA {Karimnagar} | PVR-INOX CINEMAS {Armoor} | SHETTY MULTIPLEX {Gulbarga} | PVR-INOX CINEMASORCHID MALL {Gulbarga} | INDRA CINEMAS SAPNA MALL {Bidar} | MIRAJ CINEMAS {Raichur} | YADAGIRI THEATRE {Santosh Nagar} | NATRAJ {SANGAREDDY}.



స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న నాయకులు

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న నాయకులు

షాబాద్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారం కొమరబండ బుగ్గరామేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని స్పీకర్ ప్రసాద్‌కుమార్, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డిలకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చేవెళ్ల వెంకటయ్య, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, సభ్యులు సత్యానారాయణ, కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాష్‌చంద్రబోస్ ఉన్నారు.



పార్లమెంట్‌ను సందర్శించిన బీజేపీ నాయకులు

మేడ్చల్ టౌన్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ జిల్లాకు చెందిన పలువురు బీజేపీ నాయకులు మంగళవారం ఢిల్లీలోని పార్లమెంట్ భవనాన్ని సందర్శించారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కల్పించిన సౌకర్యార్థం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు దొడ్ల మల్లికార్జున్, వెంకటేష్, లక్ష్మణ్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, వి.సుదర్శన్, దొంతిరెడ్డిలు పార్లమెంట్‌ను సందర్శించారు.



రామాలయంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

ఘనంగా ఆలయ పునఃప్రతిష్ఠ వార్షికోత్సవం

కీసర, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): కీసరలోని సీతారామచంద్రస్వామి ఆలయ పునఃప్రతిష్ఠ తృతీయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ ఉత్సవంలో ఉదయం గర్భాలయంలోని మూల విరాట్లను పంచామృతాలతో అభిషేకించారు. ఆనంతరం ఆలయ ఆవరణలో హోమం నిర్వహించారు. మూడో వార్షికోత్సవం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యల్లో విచ్చేసి పూజలు నిర్వహించి, హోమంలో పాల్గొన్నారు. ముగింపు ఉత్సవంలో భాగంగా పూర్ణాహుతి నిర్వహించి, ప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాయకపు వెంకటేష్, మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసంఘం అధ్యక్షుడు బెలిదె రమేష్‌గుప్తా, మాజీ సర్పంచ్ నాయకపు మాధురి, అర్చకుడు ప్రభాకర్ శర్మ, స్థానికులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్, నాయకులు

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

నందిగామ, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): మంచినీటి దానం మహా గొప్పదని, మనిషి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ప్రారంభించడం సేవాదృక్పథమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం నందిగామలో మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్సై గోపాలకృష్ణ, నాయకులు జిల్లెల్ల రాంరెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, చంద్రపాల్‌రెడ్డి, దేపల్లి కుమార్‌గౌడ్, కావలి కృష్ణ, నర్సింలు, పిట్టల రాములు పాల్గొన్నారు.

వడదెబ్బ సోకకుండా జాగ్రత్తలు పాటించాలి



వడదెబ్బ లక్షణాలు వివరిస్తున్న వైద్యురాలు సుజల

మోమిన్‌పేట్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): వేసవి ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మోమిన్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సుజల అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ.. శరీరం అధిక వేడిని తట్టుకోలేనప్పుడు వడదెబ్బకు గురవుతారని తెలిపారు. సన్‌స్ట్రోక్ సోకితే శరీర ఉష్ణోగ్రతతో పాటు వారి మనిషి ప్రవర్తనలో మార్పు కనిపిస్తుందన్నారు. హృదయ స్పందన వేగంగా ఉండటం, శ్వాసఎక్కువ లేదా తక్కువగా ఉండటం, చెమట రాకపోవడం, చిరాకు లేదా కంగారుగా, అపస్మారక స్థితికి వెళ్లడం జరుగుతాయన్నారు. అలాగే తలపోటు, నాలుక తడారడం, వృద్ధుల్లో స్పృహ కోల్పోవడం వంటి వడదెబ్బ లక్షణాలు వడదెబ్బతో కలుగుతాయన్నారు. వడదెబ్బ తగలకుండా ప్రజలు బయటకు వెళ్లే సమమయంలో ఎక్కువగా నీరు, పానీయాలు తీసుకోవాలన్నారు. శరీర ఉష్ణోగ్రత మామూలు స్థితిలో ఉండేలా చూసుకోవాలన్నారు. సాధ్యమైనంత మేరకు ఎండలో తిరగొద్దని, అనారోగ్య సమస్యలేమైనా తలెత్తితే వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆమె సూచించారు.

విస్తరిస్తున్న అడవులు

(ఐదో పేజీ తరువాయి)

అటవీ విస్తీర్ణం 12.15శాతానికి తగ్గింది. కేంద్ర అటవీ నిర్వహణ, ప్రణాళిక సంస్థ (కంపా) ఇచ్చే నిధులు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలతో పోలిస్తే కొంత ఎక్కువగా ఖర్చు పెట్టినప్పటికీ ఫలితాలు రాలేదు. అలాగే అటవీ భూముల్లో మొక్కలు నాటే కార్యక్రమాలు కూడా ఆశించిన స్థాయిలో జరగడం లేదు. అయితే గతంలో కంటే కొంత మెరుగ్గానే మొక్కలు నాటే కార్యక్రమాలు జరగడంతో మంచి ఫలితాలు వస్తున్నాయి.

'కంపా' నిధులపై నిర్లక్ష్యమేల?

అటవీ విస్తీర్ణం పెంచేందుకు కేంద్రం ఇచ్చే నిధులు గత పదేళ్లలో అంతంత మాత్రమే ఖర్చుచేశారు. వీటిని కూడా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటే మరింత ఫలితాలు వచ్చేవి. గడిచిన పదేళ్లలో అటవీ నిర్వహణ, ప్రణాళిక సంస్థ (కంపా) ద్వారా రాష్ట్రంలో దాదాపు మూడువేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినప్పటికీ వీటిని సక్రమంగా వినియోగించలేదు. నిధులు పుష్కలంగా అందుబాటులో ఉన్నప్పటికీ అడవుల పెంపకంపై అధికార యంత్రాంగం సరైన శ్రద్ధ తీసుకోలేదు. దీంతో ఈ నిధులు నిరుపయోగంగా మారాయి. అడవుల పెంపకం కోసం ఏర్పాటు చేసిన ఈ నిధిని వినియోగించడంలో రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాలు కూడా విఫలమయ్యాయి. మేడ్చల్ జిల్లాలో పదేళ్లలో కంపా నిధులు 62.67 శాతమే ఖర్చుచేశారు. అలాగే రంగారెడ్డిజిల్లా 64.41శాతం నిధులు ఖర్చుపెట్టారు. ఇక వికారాబాద్ జిల్లాలో కొంత మెరుగ్గా 73.22 శాతం నిధులు వరకు ఖర్చు చేశారు.



అటవీ భూముల అన్యాక్రాంతం

ఇదిలా ఉంటే పట్టణ ప్రాంతాలు శరవేగంగా విస్తరించడంతో నగర శివార్లలోని అటవీ భూములు కూడా అన్యాక్రాంతమవుతున్నాయి. గడిచిన మూడు దశాబ్దాల కాలంలో అటవీ భూములు పెద్ద ఎత్తున ఆక్రమణలకు గురయ్యాయి. ఇటీవలే కొంగర కలాన్‌లో 72 ఎకరాల అటవీ భూముల డీనోటిఫై చేసి పట్టాలు పంపిణీ చేసిన వ్యవహారంపై హైకోర్టు సీరియస్ అయ్యింది. దీనిపై తదుపరి ఎలాంటి లావాదేవీలు, నిర్ణయాలు తీసుకోరాదని ఆదేశించింది. అలాగే గడిచిన కొన్నేళ్లుగా వందలాది ఎకరాల అటవీ భూములు అన్యాక్రాంతమయ్యాయి. ఒక్క వికారాబాద్ జిల్లాలో 15600 ఎకరాల అటవీ భూములు ఆక్రమణలకు గురైనట్లు 2022లో గుర్తించారు. వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్, ధారూర్, దామగుండం, మర్పల్లి, కండ్లపల్లి, గట్‌కొండాపూర్, నాగారం, తిర్మలాపూర్, నజీరాబాద్, మహ్మదాబాద్, షైల్వార్, అడికచర్ల ప్రాంతాల్లో అన్యాక్రాంతమయ్యాయి. ఇందులో వికారాబాద్, కొడంగల్ రేంజ్‌లలోనే దాదాపు 6వేల ఎకరాలు ఆక్రమణలకు గురయ్యాయి. ఇందులో కొన్ని భూములను అటవీ శాఖ వెనక్కితీసుకున్నప్పటికీ మరికొన్ని వివాదాల్లో ఉన్నాయి.

తడబడ్డ తాండూరు.. టాప్‌లో వికారాబాద్

ఆస్తి పన్ను వసూళ్లలో రెండు బల్దియాల తీరు

- 80 శాతం దాటిన పరిగి, కొడంగల్ మున్సిపాలిటీలు
- 47 శాతానికే పరిమితమైన తాండూరు బల్దియా
- రాష్ట్రంలోనే 8వ స్థానంలో నిలిచిన వికారాబాద్


తాండూరు, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): ఆస్తి పన్ను వసూళ్లలో (2024-25 ఆర్థిక సంవత్సరం) వికారాబాద్ మున్సిపాలిటీ టాప్‌లో నిలిచి రాష్ట్రంలో 8వ స్థానాన్ని దక్కించుకుంది. తాండూరు 47 శాతంతోనే సరిపెట్టుకొని 128వ స్థానంలోకి వెళ్లింది. పరిగి, కొడంగల్ మున్సిపాలిటీలు 80శాతం లక్ష్యాన్ని దాటి మెరుగైన స్థానాన్ని సాధించాయి. మార్చి 31 అర్ధరాత్రి వరకు ఆస్తి పన్ను వసూళ్లను చేపట్టారు. ఎప్పుడూ ముందంజలో ఉండే తాండూరు బల్దియా ఈ ఏడాది పూర్తిగా వెనుకబడిపోయింది. అది కూడా ప్రత్యేకాధికారి పాలనలో వెనుకబడి ఉండటం విశేషం.

గ్రోత్ రేటు కూడా సాధించని తాండూరు

జీఎస్‌జీపీ (గ్రోత్) రేటు సాధించడంలో తాండూరు మున్సిపాలిటీ విఫలమైంది. రాష్ట్ర స్థూల నికర ఆదాయం 12.09 సాధించాల్సి ఉంది. జిల్లాలో వికారాబాద్, పరిగి, కొడంగల్ మున్సిపాలిటీలు ఆర్థిక సంవత్సరం ముగింపు (మార్చి 31) నాటికి జీఎస్‌జీపీ(గ్రోత్) రేటును సాధించాయి. గ్రోత్ రేటు సాధించాలంటే తాండూరు మున్సిపాలిటీ ఇంకా రూ.44 లక్షలు ఆస్తి పన్ను వసూళ్లు చేయాల్సి ఉంది. గ్రోత్ రేటును చేరకపోవడంతో జనాభా ప్రాతిపదికన అందించే 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోనున్నాయి.

పన్ను వసూలులో నిర్లక్ష్యం

ఆస్తి పన్ను వసూళ్లలో తాండూరు మున్సిపాలిటీ కమిషనర్‌తో సహా రెవెన్యూ విభాగం నిర్లక్ష్యం వహించింది. అతి పెద్ద మున్సిపాలిటీగా పేరున్న తాండూరు ఆస్తి పన్ను వసూళ్లలో వెనుకబడుతున్న విషయాన్ని గమనించి అనేకసార్లు సీడీఎంతో సహా పలువురు ఉన్నతాధికారులు టెలీ కాన్ఫరెన్స్‌లో కమిషనర్‌ను హెచ్చరించారు. అయినా ఆస్తి పన్ను వసూళ్లు 50 శాతం కూడా దాటక పోవడం విశేషం. దీంతో అధికారులపై చర్యలు ఉండే అవకాశం ఉంది. ఇంక్రిమెంట్లు కట్ చేస్తామని గతంలోనే మున్సిపల్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ కమిషనర్‌ను బిల్ కలెక్టర్లను హెచ్చరించారు. పలుమార్లు ఉన్నతాధికారులు తాండూరు మున్సిపాలిటీకి వచ్చి ఆస్తి పన్ను వసూలు విషయంలో సమీక్షలు నిర్వహించారు. అయినా అధికారుల్లో ఎలాంటి మార్పు రాలేదు. మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి ప్రజాప్రతినిధుల అండ చూసుకొని తనపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకుండా ఇప్పటినుంచే పైరవీలు చేస్తున్నట్టు సమాచారం. గతంలో ఈ అధికారిపై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటుకు సిద్ధమైతే మెదక్ జిల్లాకు చెందిన మంత్రి ద్వారా తన పలుకుబడిని ఉపయోగించుకొని సస్పెన్షన్ వేటు పడకుండా జాగ్రత్త పడ్డట్టు వినికిడి.



2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్ను వసూళ్ల వివరాలు

మున్సిపాలిటీ	ఇళ్లు	డిమాండ్ (రూ.కోట్లలో)	వసూలు (రూ.కోట్లలో)	శాతం	రాష్ట్రంలో స్థానం
వికారాబాద్	15,115	4.34	3.86	88.94	8
పరిగి	5,185	2.34	1.94	82.91	27
కొడంగల్	4,084	1.63	1.35	82.82	29
తాండూరు	1,14,372	9.03	4.26	47.18	128



టీ స్టాల్‌లో గొడవపడుతున్న యువకులు

చాయ్ అడ్డాలో హంగామా!

- రెండు గ్రూపుల మధ్య ఘర్షణ
- పోలీసులకు ఫిర్యాదు
- ఆలస్యంగా వెలుగులోకి ఘటన



పరిగి, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): పరిగిలోని ఓ టీస్టాల్ వద్ద రెండు వర్గాల యువకులు హంగామా సృష్టించారు. మద్యం మత్తులో పరస్పరం దాడి చేసుకున్నారు. ఆదివారం రాత్రి జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకొచ్చింది. యువకుల దాడి వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. వేర్వేరు పార్టీల మద్దతున్న యువకులు మొదట తుంకులగడ్డలో ఓ విషయంలో గొడవపడ్డారు. అనంతరం ఓ గ్రూపు యువకులు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఉన్న చాయ్ అడ్డాకు వచ్చారు. మరో గ్రూప్ యువకులూ అక్కడికి చేరుకున్నారు. దీంతో రెండు వర్గాల వారు మరోసారి ఘర్షణపడ్డారు. కూల్‌డ్రింక్ బాటిళ్లు, ఇతర సామాగ్రితో కొట్టుకున్నారు. పోలీసులు చేరుకొని వారిని చెదరగొట్టారు. సామగ్రి ధ్వంసంతో టీస్టాల్ యజమానికి తీవ్ర ఆస్తినష్టం జరిగింది. ఇరు వర్గాల వారు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గంజాయి మత్తులో దాడి చేశారని పరస్పరం ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు ఒక వర్గాన్ని పిలిపించి తీవ్రంగా కొట్టారని కొందరు ఆరోపించారు. ఇంత జరిగినా పోలీసులు పట్టించుకోకుంటే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని పట్టణవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చాయ్ విల్లాల్లో మత్తు పదార్థాల సేవనంతోనే ఘర్షణలు జరుగుతున్నాయనే అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి.

చాన్స్ ప్లీజ్..!

(ఐదో పేజీ తరువాయి)

సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌ను కలిసి లేఖ అందజేశారు. వచ్చేస్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఉమ్మడిజిల్లాలో ఒకరికైనా మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని వారు కోరారు. లేదంటే స్థానిక ఎన్నికల ఫలితాలపై ప్రభావం పడుతుందని గట్టిగానే చెప్పారు. ఇక ఇదే సమయంలో పార్టీ సీనియర్ నేత జానారెడ్డి మంత్రివర్గ విస్తరణలో హైదరాబాద్, రంగారెడ్డిజిల్లాలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖార్గే, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌కు లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ జిల్లాలకు మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం కల్పించడం వల్ల ప్రజలకు ప్రయోజనకరమే కాకుండా కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఇది దోహదపడుతుందని లేఖలో పేర్కొన్నారు. జానారెడ్డి రాసిన లేఖ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి రంగారెడ్డిజిల్లాకు మంత్రివర్గంలో స్థానం కల్పించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పడంతో మంత్రివర్గంలో స్థానం విషయంలో ఉమ్మడి జిల్లాకు అవకాశాలు కొంత మెరుగుపడ్డాయి. ఇదిలా ఉంటే గత ఎన్నికల్లో పాత ఉమ్మడి రంగారెడ్డిజిల్లాలోని 14 స్థానాల్లో నాలుగు చోట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విజయం సాధించారు. ఇబ్రహీంపట్నం నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, వికారాబాద్ నుంచి ప్రసాద్‌కుమార్, పరిగి నుంచి టి. రామ్మోహన్‌రెడ్డి, తాండూరు నుంచి మనోహర్‌రెడ్డి గెలుపొందారు. ఇందులో వికారాబాద్ స్థానం నుంచి గెలుపొందిన ప్రసాద్‌కుమార్‌కు స్పీకర్ స్థానం దక్కింది. కీలకమైన ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు మంత్రివర్గంలో స్థానం లేకపోవడం గతంలో కూడా ఎన్నడూ జరగలేదు. హైదరాబాద్‌లో అంతర్భాగంగా ఉన్న ఈ ప్రాంతం నుంచి ఒక్కరికి కూడా అవకాశం దక్కకపోవడంపై పార్టీలో అంతర్గతంగా కూడా విమర్శలు వస్తున్నాయి. దీంతో నలుగురు ఎమ్మెల్యేలు కలిసి తమలో ఎవరికైనా అవకాశం కల్పించాలని కోరుతూ పార్టీ పెద్దలను కలుస్తున్నారు. ఆదివారం ఎమ్మెల్యేలంతా పార్టీ ముఖ్యనేత జానారెడ్డిని కలిసి మద్దతు కోరారు. దీంతో ఆయన మంత్రివర్గ విస్తరణలో హైదరాబాద్, రంగారెడ్డిజిల్లాలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ అధిష్ఠానానికి లేఖ రాశారు. జానారెడ్డి హైదరాబాద్ జిల్లా కూడా ప్రస్తావించినప్పటికీ ఇక్కడ కాంగ్రెస్ నుంచి ఒక్క ఎమ్మెల్యే కూడా గెలవలేదు. దీంతో ఉమ్మడి రంగారెడ్డిజిల్లాకు కొంత అవకాశాలు ఉండచ్చని పార్టీ ముఖ్యనేతలు చెబుతున్నారు.

అంతటా ఆన్‌లైన్ చెల్లింపులే!

- గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా డిజిటల్ పేమెంట్లు
- సూపర్ మార్కెట్ నుంచి టీకొట్టు వరకూ క్యాష్‌లెస్ లావాదేవీలే!
- యాప్‌ల ద్వారా చెల్లింపులతో చిల్లర కష్టాల చెక్

చేవెళ్ల, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): సాంకేతిక పరిజ్ఞానం విస్తరించడంతో గ్రామాల్లోనూ డిజిటల్ లావాదేవీలు ఊపందుకున్నాయి. రోజురోజుకూ ఆన్‌లైన్ చెల్లింపులపై ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు. డిజిటల్ ఇండియాగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నగదు రహిత లావాదేవీలు జోరందుకున్నాయి. మొదట్లో పట్టణాలకే పరిమితైన ఆన్‌లైన్ పేమెంట్లు ఇప్పుడు గ్రామాల్లో సాధారణమయ్యాయి. చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉండి, వాటిలో ఫోన్‌పే, గూగుల్‌పే, యోనో, పేటీఎం వంటి పేమెంట్ యాప్‌లు ఉంటే చాలు.. బ్యాక్ అకౌంట్ లింక్‌తో ఫోన్‌డేటా ఆన్‌చేసి డిజిటల్ పేమెంట్లు చేస్తున్నారు. బడ్డీ కొట్టులో సింగిల్ టీ నుంచి మాల్స్ వరకూ, కూరగాయలు మొదలు జ్యువెలరీ షాపుల్లో నగల కొనుగోళ్ల వరకూ డిజిటల్ పేమెంట్లే ఎక్కువ. ఒక వేళ యూపీఐ(యాప్) లిమిట్ దాటితే నిఫ్ట్ తదితర బ్యాకింగ్ లావాదేవీలతో నగదు రహిత చెల్లింపులు చేస్తున్నారు. షాపుల వద్ద క్యూఆర్ కోడ్‌ల ద్వారా ద్వారా చెల్లింపులు చేస్తున్నారు. డిజిటల్ లావాదేవీలతో దుకాణాల్లో చిల్లర సమస్య తీరిందని వ్యాపారులు చెబుతున్నారు.



కిరాణాషాపులో డిజిటల్ పేమెంట్ చేస్తున్న వ్యక్తి

ఉధృతంగా డిజిటల్ చెల్లింపులు

కరోనాకు ముందు పట్టణాలకే పరిమితమైన ఆన్‌లైన్ చెల్లింపులు క్రమంగా గ్రామీణ ప్రాంతాలకూ విస్తరించాయి. ప్రస్తుతం ఎక్కడ చూసినా చిన్నచిన్న షాపుల్లోనూ క్యూఆర్ కోడ్ స్టిక్కర్లు కన్పిస్తున్నాయి. నగదు రహిత లావాదేవీ కావడం.. చిల్లర సమస్య లేకపోవడం, దొంగనోట్ల భయం లేకపోవడం తదితర కారణాలతో వినియోగదారులు, అమ్మకందారులూ ఈ డిజిటల్ లావాదేవీలకు మొగ్గు చూపుతున్నారు. కిరాణా షాపుల్లో, నిత్యావసర సరుకుల కొనుగోళ్లు, పెట్రోల్ బంకుల్లో, కేబుల్ రీచార్జ్, విద్యుత్/గ్యాస్ బిల్లులు తదితర వాటికి డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారు. వారాంతపు సంతల్లోనూ ఆన్‌లైన్ పేమెంట్లు ఎక్కువే చేస్తున్నారు.

పేమెంట్లు సులభతరం

డిజిటల్ పేమెంట్లు అందుబాటులోకొచ్చిన తర్వాత చెల్లింపులు సులభతరమయ్యాయి. చిల్లర బెడద తప్పింది. బ్యాంకు అకౌంట్/ క్రెడిట్ కార్డు/ పేమెంట్ యాప్‌లో బ్యాలెన్స్ ఉంటే చాలు. చెల్లింపుల్లో జవాబుదారీ తనం ఉంది. వినియోగదారులకు, మాకు ఇది సౌకర్యవంతంగా ఉంది. అనవసర ఖర్చులు తగ్గాయి. క్యూఆర్ కోడ్ ఉపయోగించి చెల్లింపులు చేయడం ప్రతీ ఒక్కరికి తేలికే!



- కుంచం శ్రీనివాస్‌గుప్తా, కిరాణా షాపు వ్యాపారి, చేవెళ్ల

జాగ్రత్తలు తప్పనిసరి



డిజిటల్ చెల్లింపుల జాగ్రత్తలపై వినియోగదారులు అవగాహన పెంచుకోవాలి. సైబర్ నేరాలపై చైతన్యవంతం కావాలి. ట్రాన్సాక్షన్ పిన్/కోడ్ నంబర్లను ఎవరికీ చెప్పొద్దు. బ్యాంకు సిబ్బందని ఫోన్స్ వస్తే స్పందించొద్దు. బ్యాంక్ అకౌంట్లు, పేమెంట్ యాప్‌ల వివరాలను సీక్రెట్‌గా ఉంచాలి. పేమెంట్ల రిఫెరెన్స్ ఐడీ నంబర్లను కొన్ని రోజులు జాగ్రత్తపర్చుకోవాలి.

- శ్రీకాంత్‌రెడ్డి, ఎస్సై, చేవెళ్ల

ఎల్లమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

కోరిన కోర్కెలు తీర్చే మండలంలోని పోలెపల్లి ఎల్లమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. దుద్యాల, ఇతర ప్రాంతాల నుంచి భారీగా తరలొచ్చారు. అమ్మవారి దర్శనం కోసం గంటల తరబడి లైన్లో నిల్చున్నారు. దాదాపు 10వేల మంది భక్తులతో ఆలయం కిటకిటలాడింది. భక్తులు అమ్మవారిని దర్శించుకొని బోన నైవేద్యం సమర్పించారు. మేకపోతులు, కోడి పుంజులు బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

దుద్యాల, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి)



ఆలయానికి వస్తున్న భక్తులు



ఆర్థిక సాయం అందజేస్తున్న దశరథ్‌నాయక్

నిరుపేదలకు అండగా ఉంటాం

కడ్తాల్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): నిరుపేదలు, బాధిత కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఎల్లవేళలా అండగా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్, లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్‌నాయక్ అన్నారు. ట్రస్ట్ సేవలను ప్రతీ గ్రామానికి విస్తరిస్తామని తెలిపారు. మంగళవారం పల్లెచెలుక తండాలో దశరథ్ పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. తండాలో ఇటీవల మృతిచెందిన రాజు, శ్రీను, రాము, వెంకటయ్య కుటుంబాలను పరామర్శించారు. ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున అందజేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా దశరథ్ కోరారు. కార్యక్రమంలో లోకేశ్ నాయక్, లాల్‌కోట నర్సింహగౌడ్, హరిచంద్, ప్రియరమేశ్, పాండు, శ్రీనునాయక్, జంగయ్య, బిచ్యానాయక్ తదితరులు ఉన్నారు.

మార్కెట్ ఆదాయం పెంపునకు చర్యలు

ఆమనగల్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి



ఆమనగల్లు, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు మార్కెట్ యార్డు ఆదాయం పెంపునకు చర్యలు తీసుకుంటున్నామని, జీరో వ్యాపారాన్ని పూర్తిగా అరికట్టి ఈ ఏడాది ప్రభుత్వ లక్ష్యాలను చేధించామని ఆమనగల్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి పట్లోళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈమేరకు మంగళవారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు పంచుకున్నారు.

ప్రశ్న: మార్కెట్ ఆదాయం పెంపునకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు : ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల్లో జీరో వ్యాపారాన్ని పూర్తిగా అరికట్టి కడ్తాల చెక్‌పోస్ట్ వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశాం. గ్రామాల్లో లైసెన్స్‌లు లేకుండా వ్యాపారం చేస్తే నోటీసులిచ్చి మార్కెట్ లైసెన్స్ పరిధిలోకి తీసుకువస్తున్నాం.

ఫటా ఫట్

ప్రశ్న: ఈ ఏడాది మార్కెట్ ఆదాయం ఏ మేరకు సమకూరింది?

జవాబు : 2024-25 ఆర్థిక సంవత్సరానికి మార్కెట్‌కు ప్రభుత్వం రూ.3.14 కోట్ల ఆదాయం లక్ష్యం నిర్దేశించింది. లక్ష్యాన్ని అధిగమించి అదనంగా రూ.10 లక్షలు చేసి రూ.3.24 కోట్లు సాధించాం.

ప్రశ్న: మార్కెట్ పరిధిలో ఎంతమంది లైసెన్స్ దారులున్నారు?

జవాబు : 20 మంది రైస్‌మిల్ లైసెన్స్‌దారులు, ముగ్గురు పత్తి మిల్లు లైసెన్స్ దారులు, నలుగురు కమీషన్ ఏజెంట్లు ఉన్నారు.

ప్రశ్న: వ్యాపారులు మార్కెట్ ఫీజు సక్రమంగా చెల్లిస్తున్నారా?

జవాబు : అందరూ క్రమం తప్పకుండా చెల్లిస్తున్నారు. ఈ ఏడాది రూ.కోటి మార్కెట్ ఫీజు వసూలు చేశాం?

ప్రశ్న: కొత్తగా ఎక్కడైన ఉప మార్కెట్లను ప్రతిపాదించారా?

జ : కడ్తాల మండల కేంద్రంలో ఉప మార్కెట్ యార్డ్ కావాలని పలువురు నాయకులు, రైతుల నుంచి ప్రతిపాదన వచ్చింది. అనువైన స్థలం కేటాయిస్తే పాలకవర్గంలో చర్చించి ప్రభుత్వానికి నివేదిస్తాం.

ప్రశ్న: మీరు రైతులకు ఇచ్చే సూచనలేమిటి?

జవాబు : రైతులు పండించిన పంట ఉత్పత్తులు మార్కెట్ యార్డ్‌లో.. కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలి. రైతులకు తగిన వసతులు కల్పిస్తున్నాం. దళారులను నమ్మి మోసపోవద్దు. ధాన్యం తొందరపడి విక్రయించొద్దు.

ఆహార భద్రతకు పెద్దపీట

- ఎమ్మెల్యేలు శంకర్, ప్రకాశ్‌గౌడ్
- జిల్లావ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ
- హర్షం వ్యక్తం చేస్తున్న పేదలు

చౌదరిగూడ, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): పేద ప్రజల ఆహార భద్రతకు ప్రజాప్రభుత్వం ప్రభుత్వం పెద్దపీట వేసిందని, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతీ కుటుంబానికి సన్న బియ్యం అందించి దేశంలోనే ఎక్కడాలేని విధంగా చరిత్రను సృష్టించిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. షాద్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ బాబర్ ఖాన్, సింగిల్‌విండో చైర్మన్ దామోదర్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు కృష్ణారెడ్డి, చలివేంద్రంపల్లి రాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూర్ : సన్నబియ్యం పథకం చారిత్రాత్మక నిర్ణయమని ఎమ్మెల్యే శంకర్ కొనియాడారు. కొత్తూర్ మున్సిపాలిటీలోని 14వ నెంబర్ చౌకధర దుకాణంలో బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్, వైస్‌చైర్మన్ రవీందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, షాద్‌నగర్ ఆర్డీవో సరిత, కాంగ్రెస్ మున్సిపల్, మండల శాఖల అధ్యక్షులు జె.సుదర్శన్‌గౌడ్, హరినాథ్‌రెడ్డి, అధికారులు, నాయకులు జనార్ధన్‌చారి, దేవేందర్‌ముదిరాజ్, శ్రీనివాస్, నవీన్‌చారి, డీలర్ భాస్కర్ తదితరులున్నారు.

కేశంపేట : ఎమ్మెల్యే శంకర్ మండల కేంద్రంలోని 1540004వ నెంబర్ రేషన్ దుకాణంలో బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తహసీల్దార్ అజాంఅలీ, ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ విశాలశ్రవణ్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ వై. యాదయ్య యాదవ్, ఏఎంసీ డైరెక్టర్లు భాస్కర్, కరుణాకర్, మండలాధ్యక్షుడు వీరేశ్, యూత్ అధ్యక్షుడు రమేష్, నాయకులు తదితరులున్నారు.

నందిగామ : మండల కేంద్రంలోని రేషన్ దుకాణాల్లో బియ్యం పథకాన్ని ఎమ్మెల్యే శంకర్ ప్రారంభించారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాంరెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, ఆర్డీవో సరిత, తహసీల్దార్ రాజేశ్వర్, మండలాధ్యక్షుడు నర్సింలు, తదితరులున్నారు.

షాద్‌నగర్ రూరల్ : ఎమ్మెల్యే శంకర్ ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్దలో బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధికారులు, నాయకులున్నారు.

శంషాబాద్ : దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలకు ఆహార భద్రత కల్పించాలన్న సంకల్పంతో సీఎం రేవంత్‌రెడ్డి సన్నబియ్యం పంపిణీ పథకాన్ని అమల్లోకి తెచ్చారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. శంషాబాద్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీశైలం రేషన్‌షాపులో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సుష్మామహేందర్‌రెడ్డి, మాజీ వైస్‌చైర్మన్ గోపాల్‌యాదవ్, వెంకటేష్‌గౌడ్, గణేష్‌గుప్తా, వెంకటేష్ ప్రసాద్, మురళి తదితరులున్నారు.

మహేశ్వరం : మండలంలోని గ్రామాలు, తుక్కుగూడ మున్సిపాలిటీలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. ఇందిరమ్మ కమిటీల అధ్యక్షులు, సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కందుకూరు : గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ అనితారెడ్డి, పీసీసీ సభ్యులు, మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఎస్.కృష్ణానాయక్‌లు అన్నారు. మండలంలోని గ్రామాల్లో బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. మాజీ వైస్ ఎంపీపీ శమంతప్రభాకర్‌రెడ్డి, పాండు, సత్యనారాయణ, కె.విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్.జగన్, ప్రశాంతి, బుక్క పాండురంగారెడ్డి, బి.నరేందర్‌రెడ్డి, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



శంషాబాద్ : బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్



చౌదరిగూడ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

చేవెళ్ల : చేవెళ్ల మండలంలో 42 రేషన్ దుకాణాలుండగా 15,988 కార్డులున్నాయి. వీటితో పాటు మరో 760 కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసింది. కొత్త కార్డులతో పాటు పాత కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది. కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు కాలేదని పలువురు వాపోయారు. ఆలూర్‌లో మాజీ సర్పంచ్ అనంతరాములుగౌడ్, చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదిరెడ్డి, పార్టీ నాయకులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆదిభట్ల : కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రతీ పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయని కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ అన్నారు. తులేకలాన్‌లో పథకాన్ని ప్రారంభించారు. డీలర్ శ్రీశైలం, సాయి, గణేష్, మహేష్, సామేల్, రాజు పాల్గొన్నారు.

యాచారం : మండలంలోని గ్రామాల్లో బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. నందివనపర్తి, యా చారం, గున్‌గల్, గడ్డమల్లాయాగూడ, మాల్, తదితర గ్రామాల్లో డీలర్లు బియ్యం పంపిణీ చేశారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

షాబాద్ : సన్న బియ్యం పంపిణీ అనేది దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోయే పథకం అని సర్దార్‌నగర్ ఏఎంసీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చంద్రశేఖర్ అన్నారు. హైతాబాద్, పోతుగల్, అంతారం, సర్దార్‌నగర్, షాబాద్ గ్రామాల్లో బియ్యం పంపిణీని ప్రారంభించారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, మాజీ ఎంపీటీసీ జయమ్మవెంకట్‌రెడ్డి, రవీందర్, మాజీ సర్పంచులు ఖాజామియాపటేల్, జనార్ధన్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రారెడ్డి, కృష్ణ, యాదయ్య, బురాన్, అహ్మద్, జానీ, పాల్గొన్నారు.

ఆమనగల్లు : రేషన్ షాపుల ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ దేశ చరిత్రలో నిలిచిపోతుందని ఆమనగల్లు మార్కెట్ చైర్‌పర్సన్ గీతనర్సింహ అన్నారు. ఆకుతోటపల్లిలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జగన్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు కృష్ణ నాయక్‌లతో కలిసి బియ్యం పంపిణీని ప్రారంభించారు. ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండాలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు మండ్లీ రాములు, మాజీ ఎంపీపీ అనితవిజయ్, సంకటోనిపల్లిలో మార్కెట్ డైరెక్టర్ రవీందర్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రాధమ్మవెంకటయ్య, మాజీ ఎంపీపీ ధనుంజయ్య, ఆమనగల్లులో మండలాధ్యక్షుడు జగన్, పట్టణాధ్యక్షుడు మానయ్య, జిల్లా నాయకుడు కృష్ణనాయక్, పోలెపల్లిలో అంజన్‌రెడ్డి బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కడ్తాల్ : మండల కేంద్రంతో పాటు మైసిగండి, రావిచెడ్, మక్తమాదారం, చల్లంపల్లిలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. శ్రీనివాస్ గౌడ్, నర్సింహ, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గీత, బీచ్యానాయక్, జహంగీర్‌అలీ, బీచ్యానాయక్, చేగూరి వెంకటేశ్, జవహర్‌లాల్, సత్యంయాదవ్, బోసు రవి, రాజేశ్, రాంచందర్‌నాయక్, తదితరులున్నారు. కాగా, సన్న బియ్యం పంపిణీని హర్షిస్తూ కడ్తాల మండలం రావిచెడ్‌లో మాజీ సర్పంచ్ భారతమ్మ విఠలయ్యగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

తలకొండపల్లి : మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మార్కెట్ చైర్‌పర్సన్ గీతనర్సింహ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కానుగుల దశరథం, అజీమ్, రవీందర్ యాదవ్, కాసు శ్రీనివాస్ రెడ్డి, డిగ్రీ కృష్ణ, తదితరులున్నారు.

మాడ్గుల : సన్నబియ్యం పథకం పేదలకు వరంలాంటిదని కొల్కులపల్లి ఎంపీటీసీ, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టారెడ్డి, నర్సంపల్లి మాజీ సర్పంచ్ హనుమానాయక్, అప్పారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పద్మ యాదయ్య, అన్నారు. గ్రామాల్లో బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువజన కాంగ్రెస్ తాలుకా అధ్యక్షులు దళపతి, బొడ్డు యాదయ్య, వెంకటేష్, మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ రాములు, తదితరులున్నారు.

హెచ్‌సీయూ భూములపై ప్రభుత్వం కుట్ర

- సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య

షాబాద్/చేవెళ్ల/మొయినాబాద్/ఇబ్రహీంపట్నం/యాచారం, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం హెచ్‌సీయూ భూములను అమ్మడానికి కుట్ర చేస్తోందని, తక్షణమే అమ్మకాన్ని నిలిపివేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ భూములు అమ్మకూడదని సీపీఐ నాయకులు యూనివర్సిటీకి వెళ్లకుండా ముందస్తుగా మంగళవారం అరెస్టు చేశారు. షాబాద్‌లో నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. 400 ఎకరాల భూమిని బలవంతంగా అమ్ముకోవాలని చూడడం రాష్ట్ర ప్రభుత్వ దుర్మార్గ చర్య అని అన్నారు. మండల కార్యదర్శి జంగయ్య, రఘురాం, నారాయణ, తదితరులున్నారు. హెచ్‌సీయూ భూముల వేలాన్ని వెంటనే రద్దు చేయాలని సీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి దేవేందర్ డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులను చేవెళ్ల పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. విద్యార్థులు, యూనియన్ నాయకుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ పలు పార్టీలు, విద్యార్థి సంఘాలు చేపట్టిన ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్టులు చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సామేల్, జంగయ్య, జగన్, బీఆర్ఎస్ యువజన, విద్యార్థి నాయకులు జెర్కోని రాజు, నిట్టు జగదీష్, తదితరులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. సీపీఐ మొయినాబాద్ మండల కార్యదర్శి శ్రీనివాస్‌ను మొయినాబాద్ పోలీసులు ముందస్తు అరెస్టు చేసి సాయంత్రం వదిలిపెట్టారు. యాచారం నుంచి ఆందోళనకు వెళుతున్న 14 మంది సీపీఎం నాయకులను యాచారం, హైదరాబాద్ గ్రీన్‌ఫార్మాసిటీ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. సీపీఎం మండల కార్యదర్శి నర్సింహ, చందూనాయక్, తదితరులున్నారు.



షాబాద్ : పోలీసుల అదుపులో సీపీఐ నాయకులు

బీజేపీ ఆధ్వర్యంలో..

షాద్‌నగర్ అర్బన్/ఆమనగల్లు/చౌదరిగూడ/కేశంపేట : హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూములను విక్రయించవద్దని విద్యార్థులు చేపట్టిన ఉద్యమానికి మద్దతునివ్వకుండా మంగళవారం బీజేపీ నాయకులను గృహ నిర్బంధం చేశారు. షాద్‌నగర్ పట్టణంలోనే కాకుండా మండలం కేంద్రాల్లో, గ్రామాల్లో నివాసముంటున్న బీజేపీ, ఆ పార్టీ అనుబంధ శాఖల ముఖ్య కార్యకర్తలను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. షాద్‌నగర్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాబయ్య, జిల్లా నాయకుడు వెంకటేష్‌గుప్తతో పాటు పలువురు నాయకులను గృహనిర్బంధం చేశారు. బీజేవైఎం నాయకుడు ప్యాట ఆశోక్ ఆధ్వర్యంలో కొందరు యువమోర్చనాయకులు హైదరాబాద్‌కు తరలివెళ్లి విక్రయ భూముల వద్ద ఆందోళన చేశారు. గృహ నిర్బంధాలు, అరెస్టులను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీవర్ధన్‌రెడ్డి, బాబయ్య, వెంకటేష్‌గుప్తలు ఖండించారు. అక్రమ అరెస్టులు, ప్రజా పోరాటాలను ఆపలేరని బీజేపీ కొందుర్గు మండలాధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ బీజేపీ నాయకులను పోలీసులు హౌజ్ అరెస్టు చేశారు. కొందుర్గులో అరెస్టయిన వారిలో లక్ష్మయ్య గౌడ్, బోయశంకర్, తదితరులు ఉన్నారు. చౌదరిగూడలో కోనేరి శ్రీనివాస్, అనిల్‌కుమార్, తదితరులున్నారు. కేశంపేటలో బీజేపీ నాయకులను ఎస్సై రాజ్‌కుమార్ అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. బీజేపీ మాజీ మండలాధ్యక్షుడు రఘురాములు గౌడ్, పసుల నర్సింహయాదవ్, మహేష్, నర్సింహులు, నరసింహ అరెస్టయిన వారిలో ఉన్నారు. హెచ్‌సీయు భూముల వేలంను ఆపాలని నగరానికి వెళ్లకుండా ఆమనగల్లులో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ దుర్గయ్య, మాజీ కౌన్సిలర్లు లక్ష్మణ్, చెన్నకేశవులు, మేడిశెట్టి శ్రీధర్, నాయకులు గోరటి నర్సింహ, రవిరాథోడ్ తదితరులను ఎస్సై వెంకటేశ్ ఆధ్వర్యంలో హౌజ్ అరెస్ట్ చేశారు.



షాద్‌నగర్ అర్బన్ : అందె బాబయ్యను గృహనిర్బంధం చేసిన పోలీసులు

సమీకృతం.. అసంపూర్ణం!

(5వ పేజీ తరువాయి)

మార్కెట్ యార్డు పైకప్పు పనులు పూర్తయ్యాయి. నిధులు విడుదల చేయకపోవడంతో కాంట్రాక్టర్ రెండేళ్లుగా పనులు చేయడం ఆపేశాడు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా..

పనులు సాగక, పర్యవేక్షణ కొరవడటంతో మార్కెట్ యార్డు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. రాత్రి పూట మద్యంప్రియులు పార్టీలు చేసుకొని తాగిన సీసాలు, ఆహార పదార్థాలు పడేయడంతో యార్డు మొత్తం చెత్తా చెదారంతో నిండిపోయింది. సమీకృత మార్కెట్ యార్డు నిర్మాణం పూర్తికాకపోవడంతో వారంతపు సంతలో ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇరుకైన ప్రాంతాల్లో సంత నిర్వహణతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మున్సిపల్ పాలకవర్గాలు లేక, ప్రత్యేకాధికారులు పట్టింపులేక, ఎమ్మెల్యే అటువైపు కన్నెత్తి చూడక మార్కెట్ యార్డు నిర్మాణం అసంపూర్తిగానే నిలిచిపోయింది. సంవత్సర కాలానికి వారంతపు సంత వేలం రూ.2కోట్ల వరకు పలికిందంటే ఈ మార్కెట్ యార్డు ఉపయోగం ప్రజలకు ఎంత అవసరమో అర్థమవుతుంది. ఇప్పటికైనా నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు

నిధులు విడుదల కాగానే పనులు ప్రారంభిస్తాం

తుక్కుగూడ మార్కెట్ యార్డు నిర్మాణానికి కావాల్సిన, రావాల్సిన నిధులు సమయానికి విడుదల కాకపోవడంతో పనులు ఆగి పోయాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో ఏమైనా నిధులు విడుదలయ్యాయా? లేదా అనే విషయంపై స్పష్టత లేదు. నిధులు త్వరలోనే మంజూరయ్యే అవకాశాలు ఉన్నాయి. నిధులు రాగానే మార్కెట్ యార్డు పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువస్తాం.

- యాదయ్య, డీఈఈ,
తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయం

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

కడ్తాల్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): మహనీయులను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎస్సై వరప్రసాద్ అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కడ్తాల మండల కేంద్రంలో నిర్వహించిన రంజాన్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం సాయంత్రం ముగిసింది. ఎస్సై వరప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందించారు. మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సైలు వరప్రసాద్, శ్రీనివాస్, చంద్రశేఖర్‌లను సన్మానించి జ్ఞాపికలు అందించారు. పోటీల్లో ప్రథమ విజేత షకీల్ టీమ్, ద్వితీయ విజేతగా అనీస్ టీమ్‌లు నిలిచాయి. మస్జీద్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ రవూఫ్, ఉపాధ్యక్షుడు జావీద్, నాయకులు లాయక్‌అలీ, జహంగీర్ అలీ, గౌస్, జహంగీర్ బాబా, ఇర్షాద్, లతీఫ్, ఇమ్రాన్ బాబా, షఫీ, షాబుద్దీన్, రబ్బాని, ఖాలేద్, హమీద్ తదితరులున్నారు.



బహుమతులు అందిస్తున్న ఎస్సై వరప్రసాద్

ఘనంగా శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు

తలకొండపల్లి, ఏప్రిల్1(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ జిల్లా నాయకుడు, శతాబ్ది టౌన్‌షిప్ ఎండీ కాసు శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తలకొండపల్లి మండలం దేవునిపడకల్, లింగరావుపల్లి, రామకృష్ణాపురం, హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో నిర్వహించిన వేడుకల్లో నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. శ్రీనివాస్‌రెడ్డి కేక్‌కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. పలుచోట్ల మొక్కలు నాటారు. శ్రీనివాస్ రెడ్డికి పలువురు నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్, ఎంపీ మల్లు రవి, డీసీసీ అధ్యక్షుడు నర్సింహరెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవ రెడ్డి, దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కాడెమోని శ్రీశైలం, మార్కెట్ డైరెక్టర్ శ్యామ్‌సుందర్ రెడ్డి, నాయకులు భిక్షపతి, కుమార్, ఇస్మాయిల్, తదితరులు ఉన్నారు.



కేక్ కట్ చేస్తున్న కాసు శ్రీనివాస్ రెడ్డి



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మహిళా కాంగ్రెస్ మండల కమిటీ

కేశంపేట, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): కేశంపేట మండల మహిళా కాంగ్రెస్ కమిటీని మంగళవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా పాపిరెడ్డిగూడ గ్రామానికి చెందిన గుండె రాణి, ఉపాధ్యక్షురాలుగా అస్మా ప్రధాన కార్యదర్శిగా అరుణ, కార్యదర్శిగా లక్ష్మీదేవి, కోశాధికారిగా నర్సమ్మ, మండల గౌరవ అధ్యక్షురాలుగా చిర్ర చెన్నమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గూడ వీరేశ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నగళ్ల రమేష్, రావుల పెంటయ్య, చేవెళ్ల నర్సింలు, శ్రీనాథ్, బీసా కరుణాకర్‌రెడ్డి తదితరులు శాలువాలతో సత్కరించారు.

PUBLIC NOTICE

The Public in general is hereby informed that our Clients, **R. Rajendra Prasad, S/o. Late R. Anjaiah and others** entered into an **Agreement of Sale** to purchase the Agriculture Dry Land in **Survey No.372/E/2, measuring Acre. 01-00 Guntas and Survey No. 374/A/3, measuring Acre. 00-21 Guntas** from its absolute owner and possessor **Kantekar Ravindar, S/o. Late Laxmanji;** and in **Survey No. 372/E/1, measuring Acre. 01-00 Guntas and Survey No. 374/A/2, measuring Acre. 00-21 Guntas** from its absolute owner and possessor **Kantekar Thirumaleshwar, S/o. Late Laxmanji situated at Kadtal-Village and Grampanchayat, Kadtal-Mandal, Ranga Reddy District.,** and paid a substantial amount as earnest money. If any person/s, financial institution/s or anybody who has any sort of objection/s, right/s, interest/s or claim/s whatsoever in any manner, may send objection/s to the undersigned along with all the relevant documents supporting their claim within **10 days** from the date of this Publication, if our Client does not receive any claims/objections within **10 days** then our Client will proceed to complete with the sale transaction thereby treating that there are no claims or objections from anybody else.

Sd/- PUNNA RAVI,
ADVOCATE & ASSOCIATES
#11-9-101, Laxmi Nagar Colony,
Road No.1, Kothapet, Hyderabad-102.
Cell: 9959910949, 9030010949.

యువ వికాసం దరఖాస్తుల గడువు 14 వరకు పెంపు

శంకర్‌పల్లి/కేశంపేట, ఏప్రిల్1(ఆంధ్రజ్యోతి): రాజీవ్ యువవికాసం పథకం దరఖాస్తుల గడువు ఈ నెల 14 వరకు పెంచినట్లు శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్యగౌడ్ తెలిపారు. శంకర్‌పల్లి మండల పరిషత్ కార్యలయంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రాజీవ్ యువవికాసం పథకాన్ని మండలంలోని నిరుద్యోగ ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబీసీ, యువత రాజీవ్ యువవికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకంలో స్వయం ఉపాధి పథకాలు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని కేశంపేట ఎంపీడీవో రవిచంద్రకుమార్ రెడ్డి ప్రకటనలో కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, ఎంబీసీ వారు దరఖాస్తు చేసుకోవచ్చాన్నారు.

మాజీ ఎంపీటీసీకి ఎమ్మెల్సీ పరామర్శ

కేశంపేట, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని తొమ్మిదిరేకుల మాజీ ఎంపీటీసీ యాదయ్య తల్లి ఇటీవల మృతి చెందింది. విషయాన్ని బీఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి మంగళవారం మాజీ ఎంపీటీసీ యాదయ్యతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యకర్తలకు, నాయకులకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆపదకాలంలో వెన్నంటి ఉంటామన్నారు. అలాగే తన వంతుగా ఆర్థిక సహాయం అందించారు. మాజీ వైస్ ఎంపీపీ సురేందర్, బాలరాజ్ గౌడ్, తలసాని వెంకట్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శేఖర్ పంతులు, నాగిళ్ల వెంకటేష్, నరసింహ, ఆంజనేయులు, నరేందర్ రెడ్డి, యాదగిరి, భాస్కర్, రాములు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



క్రైం కార్నర్

జీవితంపై విరక్తితో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య!

కేశంపేట, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): మామిడి తోటలో కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న ఓ వ్యక్తి జీవితంపై విరక్తి చెంది ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన వేముల్‌నర్వలో మంగళవారం చోటు చేసుకుంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని చిత్రకూట్ జిల్లా, గనీబ మండలం కచియపురవకు చెందిన రాధేశ్యాం, సాలుదేవి భార్యభర్తలు. తొమ్మిది నెలల క్రితం వేముల్‌నర్వ గ్రామానికి వచ్చి పవన్‌కుమార్ మామిడి తోటలో కూలి పనులకు కుదిరారు. అక్కడే ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు. మద్యానికి బానిసైన రాధేశ్యాం తరచూ భార్యతో గొడవపడేవాడు. మా ర్చి 31న రాత్రి ఇంట్లో గొడవపడి బయటకు వెళ్లాడు. మామిడి తోటలో ఓ చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. జీవితంపై విరక్తి చెందిన తన భర్త ఆత్మహత్య చేసుకున్నడని సాలుదేవి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరహరి తెలిపారు.

చెట్టును ఢీకొన్న బైక్.. వ్యక్తి మృతి

చేవెళ్ల, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): అతివేగం, అజాగ్రత్తగా ఓవ్యక్తి బైకు నడిపి రోడ్డుపక్కన గల చెట్టుకు ఢీకొన్నాడు. తీవ్రగాయాలు కావడంతో చేవెళ్లలోని పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. చేవెళ్ల ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి కథనం మేరకు.. చేవెళ్లకు చెందిన సాయికుమార్(35)తో పాటు అతడి భార్య దివ్య, మరదలు దీపికలు మంగళవారం మధ్యాహ్నం బైకుపై శంకర్‌పల్లి మండలం చందిప్పలోని దేవాలయానికి బయలుదేరారు. సాయికుమార్ అతివేగంగా బైక్ నడుపుతూ బండారు శ్రీనివాస్ కళాశాల వద్ద రోడ్డు పక్కన గల చెట్టును ఢీకొన్నాడు. అతడితో పాటు దివ్య, దీపికలు కింద పడ్డారు. సాయికుమార్‌కు తీవ్రగాయాలు కావడంతో చేవెళ్లలోని పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. దివ్య, దీపికలకు స్వల్ప గాయాలయ్యాయి. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

యువకుడు అదృశ్యం.. కేసు నమోదు



రాజేష్ శియూలీ(ఫైల్)

కేశంపేట, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): కోళ్లఫారంలో పని చేయడానికి వచ్చిన యువకుడు అదృశ్యమైన ఘటన కేశంపేట మండలం నిర్దవెల్లిలో ఆలస్యంగా వెలుగులోకొచ్చింది. సీఐ నరహరి కథనం మేరకు.. వెస్ట్ బెంగాల్‌కు చెందిన రాజు శియూలీ, రాజేష్ శియూలీ అన్నదమ్ముళ్లు. నిర్దవెల్లి గ్రామ సమీపంలో ఉన్న ఇండ్‌బ్రో కోళ్లఫారంలో మూడు నెలల కింద పనికి కుదిరారు. ఈక్రమంలో మార్చి 22న ఉదయం 11గంటల సమయంలో రాజేష్ శియూలీ రాజు శియూలీకి చెప్పకుండా బ్యాగ్ తీసుకుని రూం నుంచి వెళ్లిపోయాడు. అనంతరం రాజు కొరకు వెతికినా ఫలితం లేకపోయింది. రాజేష్ శియూలీ ప్రేమలో విఫలం చెందడంతో ఎప్పుడూ ఒంటరిగా ఉండేవాడని, మతిస్థిమితం సరిగా లేదని రాజు తెలిపాడు. ఇంట్లో నుంచి వెళ్లే సమయంలో బ్లూ కలర్ షర్టు, షార్ట్ వేసుకున్నాడని, తెల్ల రంగు.. కోలామొహం కలిగి ఉంటాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈమేరకు కేసు నమోదు చేసికుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

లాల్‌పహాడ్‌లో బాలిక..

చౌదరిగూడ, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): ఓ బాలిక అదృశ్యమైన ఘటన జిల్లేడ్ చౌదరిగూడ మండల పరిధి లాల్‌పహాడ్‌లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంగళవారం ఎస్సై విజయ్ తెలిపిన వివరాల మేరకు బీహార్‌కు చెందిన షాహిద్ అలం, భార్యతో కలిసి లాల్‌పహాడ్ బిస్కెట్ పరిశ్రమలో పని చేస్తున్నారు. అదే పరిశ్రమలో పనిచేస్తున్న ఒడిషాకు చెందిన విక్రమ్ బెహరా మార్చి 29న రాత్రి 8గంటల సమయంలో తన కూతురిని కిడ్నాప్ చేసి తీసుకుపోయాడని బాలిక తండ్రి షాహిద్ అలం ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కాగా, విక్రమ్‌కి వివాహమైందని, తనకు ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారని, వారు లాల్‌పహాడ్‌లోనే ఉన్నట్లు సమాచారం.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కడ్తాల్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): కడ్తాల మండల కేంద్రానికి చెందిన ముత్యాల పోచమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. మృతురాలి కుటుంబాన్ని మంగళవారం డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్ పరామర్శించారు. బాధిత కుటుంబానికి గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.2 వేలు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.3 వేలు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ సమకూర్చగా స్థానిక నాయకులు అందజేశారు. మంగళపల్లి నర్సింహ, రవికుమార్, దాసు, సురేశ్, శ్రీశైలం, తదితరులు ఉన్నారు.